Cell: 9440352036 మా ప్రతి అక్షరం - ప్రజల కోసం

# చిత్తూరు ఎక్స్‌ప్రెస్

APTEL:2024/86143 జాతీయ తెలుగు దినపత్రిక

Associate Editor : K L Krishnam Raju | Volume : 6 | issue: 280 | Price : 3/- | Pages : 4 | Thirupati - Chittoor

అసోషియేట్ ఎడిటర్ : కే ఎల్ కృష్ణం రాజు | సంపుటి : 6 | సంచిక :280 | శుక్రవారం 10 అక్టోబర్ 2025 | వెల : 3 | పేజీలు : 4






## భారత్‌కు తాలిబాన్ మంత్రి

- ప్రయాణ నిషేధం మినహాయింపు..
- ఆమిర్ ఖాన్ అధికారికంగా భారత్‌లో జరుపుతున్న తొలి పర్యటన
- ఇరు దేశాల ద్వైపాక్షిక సంబంధాలు, పలు ప్రాంతీయ అంశాలపై చర్చించేందుకు వారం రోజుల పాటు ఆయన భారత్‌లో పర్యటన
- ఇరు దేశాల దౌత్య సంబంధాలు, ప్రాంతీయ సమస్యలపై చర్చలు

# మళ్లీ భూసేకరణా?

- అమరావతిలో భూసేకరణ పై ఫోకస్
- రైతులు ఇవ్వని భూములను సేకరించడానికి ప్రభుత్వం ఉత్తర్వులు
- 217 చదరపు కిలోమీటర్ల పరిధిలో ఉన్న ఈ భూములను ప్రాజెక్టుల అవసరాలకు అనుగుణంగా సేకరించనున్నారు
- 2013 భూ సేకరణ చట్టాన్ని వర్తింపజేయనున్నారు.
- ఈ లెక్కన 2800 ఎకరాల భూమి ఇంకా సమీకరణలు ఇవ్వాల్సి ఉంది



**చిత్తూరు ఎక్స్‌ప్రెస్, విజయవాడ**

అమరావతి రాజధానిపై ఏపీ ప్రభుత్వం దృష్టి పెట్టింది. అమరావతిలో భూసేకరణ పై ఫోకస్ చేసింది. రైతులు ఇవ్వని భూములను సేకరించడానికి ప్రభుత్వం ఉత్తర్వులు జారీచేసింది. 217 చదరపు కిలోమీటర్ల పరిధిలో ఉన్న ఈ భూములను ప్రాజెక్టుల అవసరాలకు అనుగుణంగా సేకరించనున్నారు. 2013 భూ సేకరణ చట్టాన్ని వర్తింపజేయనున్నారు. గతంలో నోటిఫై చేసిన 343.36 ఎకరాల భూసేకరణను ఉపసంహరించి.. కోర్టు కేసులను పరిష్కరించడానికి సీఆర్డీఏకు అనుమతి ఇచ్చారు. ఈ లెక్కన 2800 ఎకరాల భూమి ఇంకా సమీకరణలు ఇవ్వాల్సి ఉంది. గుంటూరు జిల్లా కలెక్టర్ నోటిఫికేషన్ జారీ చేయనున్నారు.అమరావతి రాజధానికి సంబంధించి భూ సమీకరణలో - మిగతా3లో



## రాష్ట్ర అభివృద్ధికి జగన్ వ్యతిరేకి

- డాక్టర్ అవ్వాలనే పేద విద్యార్థుల కలలకు జగన్ అడ్డుగా నిలుస్తున్నాడు
- ప్రభుత్వ మెడికల్ కాలేజీల్లో ప్రైవేట్ కోటాకు 50శాతం సీట్లు కేటాయిస్తూ నిర్ణయం తీసుకుంది జగన్ ప్రభుత్వం కాదా?
- ప్రభుత్వ మెడికల్ కాలేజీల నిర్మాణాలకు రాష్ట్ర ప్రభుత్వ నిధులు రూపాయి కూడా జగన్ ప్రభుత్వం ఎందుకు ఖర్చుపెట్టలేదని ప్రశ్నించిన మంత్రి అచ్చెన్నాయుడు

**చిత్తూరు ఎక్స్‌ప్రెస్,, అమరావతి**

పులివెందుల ఎమ్మెల్యే జగన్‌మోహన్ రెడ్డి ప్రజాసంపదను దోచుకున్న దోపిడీ పాలనకు ప్రతిరూపమని వ్యవసాయ శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు ఓ ప్రకటనలో మండిపడ్డారు. ప్రజల సంక్షేమం కంటే వ్యక్తిగత లాభాలు, కుటుంబ ప్రయోజనాలకే ప్రాధాన్యం ఇచ్చిన జగన్ పాలనను ప్రజలు మరచిపోలేరన్నారు. జగన్ రెడ్డి రాష్ట్ర - మిగతా3లో



## భారత అభివృద్ధిపై యూకే ప్రధాని ప్రశంసలు

- ట్రంప్ డెడ్ ఎకానమీ వ్యాఖ్యలకు కౌంటర్
- భారత్ ఇటీవలే జపాన్‌ను అధిగమించి నాలుగో అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా అవతరించింది
- 2028 నాటికి భారత్ ప్రపంచంలోనే మూడో అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా అవతరించే దిశగా పయనిస్తోంది
- ఇక్కడికొచ్చి ఈ పరిస్థితులు చూస్తుంటే మీరు లక్ష్యాన్ని చేరుకునే దిశగా వేగంగా అడుగులు వేస్తున్నట్లు స్పష్టమవుతోంది.




## ఆసక్తికరం... బీహారీయం

- గత ఎన్నికల కంటే భిన్నంగా బీహార్ అసెంబ్లీ ఎన్నికలు
- ఓటర్ల జాబితా స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ తర్వాత జరుగుతున్న మొదటి ఎన్నిక ఇది
- బీహార్‌లో సీట్ల పొత్తుపై అటు ఎన్డీఏ కూటమి, ఇటు ఇండి కూటమి కసరత్తు వేగవంతం
- చెరి సగం సీట్లలో పోటీ చేయాలన్న ఆలోచనలో భారతీయ జనతా పార్టీ, జేడీయూ పార్టీలు
- అయితే 40 సీట్లు ఇవ్వకుంటే ప్రశాంత్ కిశోర్‌తో పొత్తుకు చిరాగ్‌పాశ్వాన్ రెడీ అవుతున్నట్టు వార్తలు

### నకిలీ మద్యం సరఫరాను నియంత్రించేందుకు

## కట్టుదిట్టమైన చర్యలు

- నకిలీ మద్యంపై తప్పుడు ప్రచారం చేసిన వారిపై బిఎన్ఎస్ సెక్షన్ల కింద చర్యలు
- ములకల చెరువు కల్తీ మద్యం చర్యలు తప్పవు
- రాష్ట్ర ఎక్సైజ్,భూగర్భ గనుల శాఖా మంత్రికొల్లు రవీంద్ర



**చిత్తూరు ఎక్స్‌ప్రెస్, అమరావతి**

రాష్ట్రంలో నకిలీ మద్యం తయారీని నియంత్రించేందుకు కట్టుదిట్టమైన చర్యలు తీసుకుంటున్నామని రాష్ట్ర ఎక్సైజ్ మరియు భుగర్భ గనుల శాఖామాత్యులు కొల్లు రవీంద్ర వెల్లడించారు. ఈమేరకు గురువారం ఎపి సచివాలయంలో నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ నకిలీ మద్యం నివారణకు ఎక్సైజ్ శాఖలోని ఎన్ఫోర్సుమెంట్ విభాగం సమర్ధవంతంగా పనిచేస్తోందని స్పష్టం చేశారు. నవోదయం కింద ఇప్పటికే 21 జిల్లాలను సారా రహిత జిల్లాలుగా చేయడం జరిగిందని - మిగతా3లో

### మెడికల్ కాలేజీలను ప్రైవేట్ పరం చేయడాన్ని

## వ్యతిరేకిస్తున్నాం

- మెడికల్ కాలేజీలను ప్రైవేటీకరణ చేస్తే..
- పేదవారికి వైద్యం ఎలా అందుతుంది?'
- ఏడాదికి 150 మెడికల్ కాలేజీ సీట్లను అందుబాటులోకి తెచ్చాం
- అలాంటి ప్రభుత్వ మెడికల్ కాలేజీలను ప్రైవేట్ పరం చేస్తే పేదవారికి వైద్యం ఎలా అందుతుంది
- చంద్రబాబు పేదవాడికి అన్యాయం చేస్తున్నారు
- విజయనగరం,పాడేరు మెడికల్ కాలేజీలు క్లాసులు ప్రారంభమయ్యాయి
- చంద్రబాబును అడుగుతున్నాం.. చంద్రబాబు ఉత్తరాంధ్రలో నాలుగు మెడికల్ కాలేజీల పరిస్థితుల ఇవి



**చిత్తూరు ఎక్స్‌ప్రెస్, నర్సీపట్నం**

ప్రజారోగ్యం, రాష్ట్ర పిల్లల భవితవ్యానికి గొడ్డలి పెట్టులా మారిన ప్రభుత్వ వైద్య కళాశాలల ప్రైవేటీకరణపై వైఎస్సార్‌సీపీ అధినేత, మాజీ సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ధ్వజమెత్తారు. ఈరోజు(గురువారం, అక్టోబర్ 9వ తేదీ) నర్సీపట్నం మెడికల్ కాలేజీని సందర్శించిన వైఎస్ జగన్.. చంద్రబాబు చేస్తున్న ప్రైవేటీకరణ కుట్రలను ఎండగట్టారు. - మిగతా3లో



## కొన్ని పార్టీలు ఎస్ఐఆర్‌కు సహకరించడం లేదు

- తప్పుడు కథనాలు సృష్టించేందుకు ప్రయత్నిస్తున్నాయి
- అంతకుముందు ప్రతిపాదిత జాబితాలో పేరు ఉండి, తుది జాబితాలో తొలగించిన 3.36లక్షల ఓటర్ల వివరాలను అందజేయాలి
- ఈ అంశం గందరగోళంగా ఉందని, వీరికి అప్పీలు చేసుకునే అవకాశం కల్పించాలని స్పష్టం

### మాటిస్తున్నా.. ఉప్పాడలో

## సీ ప్రొటెక్షన్ వాల్ నిర్మిస్తా

- చేపల వేటపై 7 వేలకు పైగా కుటుంబాలు ఆధారపడి ఉన్నాయి
- వేట నిషేధ సమయంలో మత్స్యకారులకు ఏటా రూ.20 వేలు ఇస్తున్నాం
- పరిశ్రమల వ్యర్థాల వల్ల మత్స్య సంపద తగ్గిపోతోందనే ఆందోళన ఉంది
- రూ.323 కోట్లతో సీ ప్రొటెక్షన్ వాల్ నిర్మాణానికి కేంద్రం సానుకూలం ఉంది



**చిత్తూరు ఎక్స్‌ప్రెస్, కాకినాడ**

ఆంధ్రప్రదేశ్ ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ కాకినాడలోని కలెక్టరేట్ లో ఉప్పాడ ప్రాంతానికి చెందిన మత్స్యకార ప్రతినిధులు, అధికారులతో ఆయన సమావేశమయ్యారు. ఈ సందర్భంగా మత్స్యకారులతో మాట్లాడిన పవన్ వారి సమస్యలను తెలుసుకున్నారు. ఈ సమావేశంలో ఉప్పాడ మత్స్యకారుల సమస్యలపై చర్చించామని పవన్ కల్యాణ్ తెలిపారు. చేపల వేటపై 7 వేలకు పైగా కుటుంబాలు ఆధారపడి ఉన్నాయని, వేట నిషేధ సమయంలో మత్స్యకారులకు ఏటా రూ.20 వేలు ఇస్తున్నామని డిప్యూటీ సీఎం అన్నారు. పరిశ్రమల వ్యర్థాల వల్ల మత్స్య సంపద తగ్గిపోతోందనే ఆందోళన ఉందన్నారు. ఉప్పాడ సీ ప్రొటెక్షన్ వాల్ నిర్మాణంపై ఈనెల 14న సమావేశం నిర్వహిస్తామని, అలానే ఉప్పాడ సీ ప్రొటెక్షన్ వాల్ నిర్మిస్తామని మత్స్యకారులకు పవన్ కల్యాణ్ హామీ ఇచ్చారు. ఇక పవన్ కల్యాణ్ మాట్లాడుతూ..' - మిగతా3లో

## స్వచ్ఛ కార్యాలయంగా రాష్ట్రస్థాయి
## అవార్డు అందుకున్న కుప్పం కడా కార్యాలయం



**కుప్పం, చిత్తూరు ఎక్స్ ప్రెస్,అక్టోబర్ 09:**
రాష్ట్ర వ్యాప్తంగా నిర్వహించిన స్వర్ణ ఆంధ్ర స్వచ్ఛ ఆంధ్ర అవార్డుల ప్రదానోత్సవంలో కుప్పం ఏరియా డెవలప్మెంట్ అథారిటీ కార్యాలయం (కడ) "స్వచ్ఛ కార్యాలయంగా" గుర్తింపు పొంది రాష్ట్రస్థాయి అవార్డు అందుకుంది. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు చేతుల మీదుగా కుప్పం కడ ప్రాజెక్ట్ డైరెక్టర్ వికాస్ మర్మత్ ఈ అవార్డును స్వీకరించారు. ఈ సందర్భంగా గురువారం కుప్పం కడ కార్యాలయంలో ప్రాజెక్ట్ డైరెక్టర్ వికాస్ మర్మత్‌ను ప్రభుత్వ విప్, ఎమ్మెల్సీ, కడ అభివృద్ధి కమిటీ రాజకీయ చైర్మన్ డాక్టర్ కంచర్ల శ్రీకాంత్ ఘనంగా సన్మానించి అభినందించారు. ఆయన మాట్లాడుతూ కుప్పం ప్రాంతాన్ని రాష్ట్రంలోనే అభివృద్ధి మోడల్‌గా తీర్చిదిద్దాలన్న ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు దిశానిర్దేశాలను అనుసరించి కడ కార్యాలయం సమర్థంగా పనిచేస్తోందని అన్నారు. వికాస్ మర్మత్ కడ ప్రాజెక్ట్ డైరెక్టర్‌గా బాధ్యతలు స్వీకరించిన తర్వాత కుప్పం పట్టణం మరియు పరిసర ప్రాంతాల అభివృద్ధికి అహర్నిశలు శ్రమించి, పలు వినూత్న ప్రణాళికలను రూపొందించారని ఎమ్మెల్సీ కంచర్ల శ్రీకాంత్ పేర్కొన్నారు. కార్యాలయ శుభ్రత, పారదర్శక నిర్వహణ, ప్రజాసేవల నాణ్యతలో కుప్పం కడ రాష్ట్రానికి ఆదర్శంగా నిలిచిందని ఆయన అభినందించారు. ఈ కార్యక్రమంలో కుప్పం నియోజకవర్గ మైనార్టీ విభాగ అధ్యక్షులు జాకీర్, మైనార్టీ నేత ఫైరోజ్, మాజీ ఎంపీటీసీ ఉమాపతి, కడ సిబ్బంది, స్థానిక నాయకులు పాల్గొన్నారు. ప్రాంత అభివృద్ధికి కడ కార్యాలయం చేస్తున్న కృషిని గుర్తించి ప్రభుత్వం రాష్ట్ర స్థాయి అవార్డుతో గౌరవించడం గర్వకారణమని పాల్గొన్నవారు పేర్కొన్నారు.

## చెత్త రహిత కుప్పం వైపు మరో అడుగు



**కుప్పం, చిత్తూరు ఎక్స్ ప్రెస్,అక్టోబర్ 09:**
రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు పిలుపు మేరకు చెత్త రహిత సమాజ స్థాపనలో భాగంగా కుప్పం పురపాలక సంఘం ఆధ్వర్యంలో టాటా సంస్థ సహకారంతో చెత్త నుండి సంపద సృష్టి కార్యక్రమం కొనసాగుతోంది. పట్టణంలోని ఫిషర్ మెన్ కాలనీలో ఈ కార్యక్రమాన్ని నిర్వహించి, ప్రజలకు చెత్త వర్గీకరణ ప్రాముఖ్యతపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా పొడి చెత్తను ప్రజల నుండి సేకరించి, వాటి విలువకు తగ్గట్లు నిత్యావసర సరుకులను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో 11వ క్లస్టర్ ఇన్చార్జి కన్నన్, బెస్త కుల రాష్ట్ర కార్పొరేషన్ డైరెక్టర్ తిరుమగళ్, స్థానిక యూనిట్ ఇన్చార్జి డీకేపల్లి మణి, పట్టణ పార్టీ అధ్యక్షులు ఇర్ఫాన్, బూత్ ఇన్చార్జి ప్రకాష్, కౌన్సిలర్ అభ్యర్థి రవి తదితరులు పాల్గొన్నారు. ప్రజల్లో చెత్తను వేరు చేసి ఇవ్వాలన్న చైతన్యం పెరుగుతోందని, ఈ కార్యక్రమాలు పట్టణాన్ని స్వచ్ఛంగా, అందంగా మార్చడంలో మైలురాయిగా నిలుస్తాయని నిర్వాహకులు తెలిపారు.

## కుప్పంలో పాలిహౌస్ సాగుపై
## రైతులకు శిక్షణా కార్యక్రమం



**కుప్పం, చిత్తూరు ఎక్స్‌ప్రెస్, అక్టోబర్ 09:**
రైతుల ఆదాయాన్ని పెంపొందించడం, ఆధునిక వ్యవసాయ పద్ధతులను పరిచయం చేయడం లక్ష్యంగా కుప్పం ఉద్యాన శాఖ, సీడ్ ఏపీ సంయుక్త ఆధ్వర్యంలో పాలిహౌస్ సాగుపై రైతులకు శిక్షణా కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో చిత్తూరు జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్ ప్రధాన అతిథిగా పాల్గొని మాట్లాడుతూ, పాలిహౌస్ పద్ధతిలో పంటలను సాగు చేయడం ద్వారా తక్కువ నీటితో అధిక దిగుబడులు సాధించవచ్చని, వాతావరణ మార్పుల ప్రభావం లేకుండా పంటలను రక్షించుకోవచ్చని రైతులకు వివరించారు. ఎమ్మెల్సీ డాక్టర్ కంచర్ల శ్రీకాంత్ మాట్లాడుతూ, కుప్పం ప్రాంతం వాతావరణపరంగా పాలిహౌస్ సాగుకు అనుకూలమని, ప్రభుత్వ సహకారంతో రైతులు ఈ సాంకేతికతను ఉపయోగించి లాభదాయకమైన పంటలను పండించాలని సూచించారు. ఏపీఎస్ఆర్టీసీ ఉపాధ్యక్షులు పి. ఎస్. మునిరత్నం మాట్లాడుతూ, రైతుల అభివృద్ధి కోసం సీఎం నారా చంద్రబాబు నాయుడు ప్రత్యేక దృష్టి సారించారని, ప్రతి రైతు ఆధునిక వ్యవసాయ పద్ధతులను నేర్చుకోవాలని సూచించారు. ఏఎంసీ చైర్మన్ జి.ఎం. రాజు మాట్లాడుతూ, మార్కెట్ ఆధారిత పంటలపై దృష్టి పెడితే రైతులకు మంచి ఆదాయం వస్తుందని తెలిపారు. ఈ శిక్షణలో నిపుణులు పాలిహౌస్ నిర్మాణ పద్ధతి, పంటల ఎంపిక, నీటి వినియోగం, ఎరువుల వాడకం, వ్యాధి నియంత్రణ వంటి అంశాలపై రైతులకు అవగాహన కల్పించారు. కార్యక్రమంలో కడపిడి వికాస్ మరమ్మత్, ఉద్యాన శాఖ అధికారులు, సీడ్ ఏపీ ప్రతినిధులు, రైతులు భారీగా పాల్గొన్నారు. రైతులు ఈ కార్యక్రమం ద్వారా ఎంతో ఉపయోగకరమైన సమాచారం అందుకున్నామని పేర్కొన్నారు. భవిష్యత్తులో కూడా ఇలాంటి శిక్షణా కార్యక్రమాలు నిర్వహించాలని రైతులు కోరుకున్నారు.

## శ్రీశ్రీశ్రీ కట్ట పుట్టాలమ్మ ఆలయ హుండీ లెక్కింపు

**రేణిగుంట, చిత్తూరు ఎక్స్ ప్రెస్, అక్టోబర్ 09:**



రేణిగుంట మండలం కరకంబాడి గ్రామం నందు వెలసిన శ్రీశ్రీశ్రీ కట్ట పుట్టాలమ్మ ఆలయ హుండీ కలెక్షన్ను గురువారం నాడు ఆలయం వద్ద కమిటీ చైర్మన్ పాడి రాజేంద్ర పంచాయతీ కార్యదర్శి ఎంజి రమేష్ బాబు ఆధ్వర్యంలో లెక్కింపు కార్యక్రమం జరిగింది .ఈ ఉండి లెక్కింపులో 8 లక్షల 360 రూపాయలు ఉండి ఆదాయం వచ్చినట్టు ఆలయ కమిటీ వారు తెలిపారు.

# ఇండియా పై అమెరికా పెత్తనాన్ని వ్యతిరేకించండి
## జీఎస్టీ పేరుతో మొత్తం దోచుకున్న దాన్ని తిరిగి ఇవ్వాలి
### సిపిఎం జిల్లా కార్యదర్శి వాడ గంగరాజు డిమాండ్




**పలమనేరు, చిత్తూరు ఎక్స్ ప్రెస్, సెప్టెంబర్ 09:**
సిపిఎం ఆధ్వర్యంలో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల ప్రజా వ్యతిరేక విధానాలపైన భారతదేశంపై అమెరికా పెత్తనాన్ని వ్యతిరేకించాలని సిపిఎం క్షేత్రస్థాయి నుండి ప్రజలను చైతన్యవంతులు చేయడానికి విస్తృత కార్యక్రమాలు చేస్తున్నదని ఈ కార్యక్రమాలను జయప్రదం చేయాలని గురువారం పలమనేరు సిపిఎం కార్యాల యంలో జరిగిన విలేకరుల సమావేశం లో సిపిఎం జిల్లా కార్యదర్శి వాడ గంగరాజు పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అమెరికా అధ్యక్షుడు ట్రంప్ భారతదేశంలో భారీ స్థాయిలో సుంకాలు విధించి ఇబ్బందులు గురి చేయడం దారుణమని ప్రతి ఒక్కరు వ్యతిరేకించాలని పిలిపించారు. భారతదేశ ప్రధాని ట్రంప్ నాకు చాలా మంచి మిత్రుడు అని విదేశాలకు వెళ్లి గొప్పగా చెప్పుకుంటూ అలాంటి ట్రంప్ మన దేశంపై పెత్తనం చేస్తుంటే చూస్తూ ఉండడంఏమిటి అనిప్రశ్నించారు. కేంద్రంలోని మతోన్మాద బిజెపి ప్రభుత్వం అవలంబిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలపై ప్రజలలో వ్యతిరేకత పెరుగుతున్న సందర్భంలో ప్రజలను తప్పుదారి పట్టిస్తు న్నదని విమర్శించారు. బీహార్లో లక్షలాది హెూటల్ తొలగించి మళ్లీ అధికారంలోకి రావడానికి ప్రయత్నం చేస్తున్నదని ఓట్ల చోరీతో వ్యతిరేకత వస్తుంటే వాటి నుంచి బయటపడడానికి ప్రజలను మభ్య పెట్టడానికి జీఎస్టీతగ్గించి గొప్పలుచెప్పుకుంటుంది, మరి ఇన్ని సంవత్సరాలుగా జీఎస్టీ పేరుతో పేదలనుంచి దోచుకున్న డబ్బులు మొత్తాన్ని తిరిగి చెల్లించాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వ రంగ సంస్థలను ప్రైవేటు చేస్తూ కార్పొరేట్ శక్తులకు ఊతంఇచ్చే విధంగా వ్యవహరించడం దారుణం అన్నారు. మోడీ తీసుకున్న నిర్ణయాలను రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం తూచా తప్పకుండా అమలు చేయడానికి వేగంగా నిర్ణయాలు చేస్తున్నదని తెలిపారు. మొన జరిగిన అసెంబ్లీ సమావేశాల్లో 13 గంటలు పని విధానాన్ని తీసుకువచ్చి రాత్రుల్లో కూడా మహిళలను డ్యూటీ చేసే విధంగా నిర్ణయం చేయడం దుర్మార్గమన్నారు. చిత్తూరు జిల్లాలో పేదల భూ సమస్యలు రోజు రోజుకీ పెరుగుతున్నాయని ఆ సమస్యల పరిష్కారం కోసం సిపిఎం పోరాటాలకు సిద్ధమవుతున్నదని తెలిపారు. ఈ సమస్యలను క్షేత్రస్థాయి నుంచి ప్రజలను చైతన్యవంతం చేయడానికి సిపిఎంసభ్యు లంతా ప్రజల్లో ఉండి పనిచేయాలని పిలుపునిచ్చారు. సిపిఎం నాయకులు, కుమారస్వామి రెడ్డి, మాట్లాడుతూ కేంద్రంలోని మతోన్మాద బిజెపి ప్రభుత్వం ఎల్ ఐసి బిఎస్ఎన్ఎల్ పోస్టల్ ఇతర ప్రభుత్వరంగ సంస్థలను ప్రైవేటీకరణ చేసి కార్పొరేట్ శక్తులకు అనుకూలంగా వ్యవహరిస్తున్నదని ప్రభుత్వరంగసంస్థలు బాగుంటేనే దేశం అభివృద్ధి అవుతుందని తెలిపారు. కులాల పేరుతో మతాలపేరుతో ప్రజలమధ్య చిచ్చుపెట్టి అధికారం చేపట్టడం సిగ్గుచేటు అన్నారు. ప్రజలందరూ సిపిఎం చేసే కార్యక్రమాలో పాల్గొని ప్రజా ఉద్యమాలను బలోపేతం చేయడానికి సహకరించాలని కోరారు. ఈ సమావేశంలో సిపిఎం జిల్లా నాయకులు గిరిధర్ గుప్తా ప్రతాప్ శ్రీరాములు ధనలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ దక్షణాకాశీ విశ్వేశ్వర స్వామికి
## అంగరంగ వైభవంగా మండల పూజ



**కల్లూరు,చిత్తూరు ఎక్స్‌ప్రెస్, అక్టోబర్ 09:**
శ్రీదక్షిణ కాశీ విశ్వేశ్వర స్వామికి గురువారం మండల పూజ అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఆలయంలో ఉదయం గణపతి ప్రార్థన, కలస స్థాపన, స్వస్తి పుణ్యం, రుద్రాభిషేకం, మహా మంగళహారతి గావించి భక్తులకు తీర్థ ప్రసాదాలు అందజేశారు. ఆలయ ప్రధాన అర్చకులు హెచ్ .ఎన్ రాజశేఖర్ దీక్షితులు పూజా కార్యక్రమాలు నిర్వహించారు. బెంగళూరు వాస్తవ్యులు హెచ్. జయమ్మ, హెచ్. ముని రాజు కుటుంబ సభ్యులు పూజా కార్యక్రమాల్లో పాల్గొన్నారు. కమ్మపల్లి వాస్తవ్యులు లెక్కల భారతమ్మ, లెక్కల చక్రపాణి ప్రసన్న లక్ష్మి వాళ్ల కుటుంబ సభ్యులు పాల్గొన్నారు. భక్తులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. పెద్ద ఎత్తున భక్తులు మండల పూజలో పాల్గొన్నారు.

## కుప్పంలో ఉచిత రక్తపరీక్షా శిబిరం
## ప్రజల ఆరోగ్య భద్రతకు పెద్దపీట



**కుప్పం, చిత్తూరు ఎక్స్ ప్రెస్,అక్టోబర్ 09:**
రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆదేశాల మేరకు ప్రజల ఆరోగ్య భద్రతను దృష్టిలో ఉంచుకుని భవ్య ఆరోగ్య సంస్థ సహకారంతో కుప్పం పట్టణంలో ఉచిత రక్తపరీక్షా శిబిరాలు నిర్వహిస్తున్నాయి. ఎమ్మెల్సీ డాక్టర్ కంచర్ల శ్రీకాంత్, ఏపీఎస్ఆర్టీసీ ఉపాధ్యక్షులు పి.ఎస్. మునిరత్నం, కెపిఎం డెవలప్మెంట్ అథారిటీ చైర్మన్ డాక్టర్ సురేష్ బాబు బుధవారం ప్రభుత్వ ఆసుపత్రి ప్రాంగణంలో ఈ శిబిరాన్ని ప్రారంభించి, ప్రజలకు ఉచిత వైద్య సేవలను అందించే దిశగా ముందడుగు వేశారు. ఈ కార్యక్రమంలో భాగంగా గురువారం కుప్పం పట్టణం 11వ క్లస్టర్ పరిధిలో రక్తపరీక్షా శిబిరం నిర్వహించబడింది. వైద్య శాఖ సిబ్బంది ప్రజలకు రక్తపరీక్షలు నిర్వహించి, నివేదికలను అందజేశారు. ఈ కార్యక్రమానికి 11వ క్లస్టర్ ఇంచార్జి కన్నన్, బెస్త కుల రాష్ట్ర కార్పొరేషన్ డైరెక్టర్ తిరుమగళ్ ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రజల ఆరోగ్యంపై ప్రత్యేక దృష్టి సారించిందని, ప్రతి ఒక్కరూ సమయానుసారం వైద్యపరీక్షలు చేయించుకోవాలని సూచించారు. స్థానిక యూనిట్ ఇన్చార్జి డీకేపల్లి మణి, పట్టణ పార్టీ అధ్యక్షులు ఇర్ఫాన్, కౌన్సిలర్ అభ్యర్థి రవి, లోకనాథ్, సచివాలయ సిబ్బంది, స్థానిక ప్రజలు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. కార్యక్రమం విజయవంతంగా నిర్వహించడంలో వైద్య సిబ్బంది చురుకైన పాత్ర పోషించారు. ప్రజల నుంచి మంచి స్పందన లభించిందని నిర్వాహకులు తెలిపారు. ఇలాంటి ఆరోగ్య శిబిరాలు భవిష్యత్తులో మరిన్ని ప్రాంతాల్లో కూడా నిర్వహించాలని స్థానికులు అభిప్రాయపడ్డారు.

## మాజీమంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డిని
## సన్మానించిన వల్లివేడు పృద్విరెడ్డి

**కల్లూరు, చిత్తూరు ఎక్స్ ప్రెస్, అక్టోబర్ 09:**



తిరుపతిలో మాజీ మంత్రి ఎమ్మెల్యే పెద్ది రెడ్డి రామచంద్రారెడ్డిని గురువారం వైసీపీ రాష్ట్రప్రధాన కార్యదర్శిగా నియమితులైన వల్లివేడు పృథ్వీరెడ్డి మర్యాదపూర్వకంగా కలిసి సన్మానించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే రామచంద్రారెడ్డి మాట్లాడుతూ అందర్నీ సమన్వయం చేసుకుంటూ పార్టీ అభ్యున్నతికి నిరంతరం కృషి చేయాలని వల్లివేడు పృథ్వీ రెడ్డికి సూచించారు.

## శ్రీ వరసిద్ధి వినాయక కాణిపాకం దేవస్థానం
## కమిటి బోర్డు సభ్యులు వసంతమ్మకు సన్మానం



**కుప్పం, చిత్తూరు ఎక్స్ ప్రెస్, అక్టోబర్ 09:**
కుప్పం మండలం నూలుకుంటకు చెందిన తెలుగుదేశం పార్టీ సీనియర్ మహిళ నేత వసంతమ్మను శ్రీ వరసిద్ధి వినాయక కాణిపాకం దేవస్థానం కమిటి బోర్డు సభ్యులుగా ఎన్నుకోవడం పై ఆనందం వ్యక్తం చేస్తూ కౌన్సిలర్లు సోమశేఖర్, జిమ్ దాము, మాజీ ఎంపిటిసి ఉమాపతి, మాజీ వార్డ్ మెంబర్ కిరణ్, స్థానిక కూటమి నాయకులు వసంతమ్మను ఘనంగా సన్మానించారు. 16 మందితో కాణిపాకం శ్రీవరసిద్ధి వినాయక స్వామి ఆలయ పాలక మండలి ఏర్పడింది. కాణిపాకం శ్రీ వరసిద్ధి వినాయక స్వామి ఆలయ పాలకమండలిలో కుప్పం నియోజకవర్గానికి సంబంధించి ఇద్దరికీ డైరెక్టర్లుగా అవకాశం కల్పించారు. జనసేన పార్టీ కుప్పం ఇన్చార్జ్ డాక్టర్ బీవీ నరేష్, టీడీపీ సీనియర్ మహిళ నేత నూలుకుంట వసంతమ్మను ఆలయ కమిటీ డైరెక్టర్లుగా నియమించారు. దీనిపై కూటమి నేతలు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

## సోషియల్ మీడియా మోసాలతో జాగ్రత్త
### - అర్బన్ సీఐ మంజునాథ రెడ్డి
### సీఐఎస్ఎఫ్ సిబందికి సైబర్ నేరాలపై అవగాహన కార్యక్రమం



**రేణిగుంట, చిత్తూరు ఎక్స్ ప్రెస్, అక్టోబర్ 09:**
రేణిగుంటమండలం గజులమండ్యం సీఐ ఎం.మంజునాథ రెడ్డి ఆధ్వర్యంలో, పీఎస్సై ప్రవల్లిక, సైబర్ సెల్ పోలీస్ సిబ్బంది. రాజు, ధనలతో కలిసి ఎయిర్ పోర్టు ప్రాంగణంలో సీఐఎస్ఎఫ్ సిబ్బందికి సైబర్ నేరాలపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా డిజిటల్ అరెస్ట్‌లు, ఇన్వెస్ట్‌మెంట్ మోసాలు,ఓటీపీ మోసాలు, లోన్ యాప్ మోసాలు, ఇంపర్సనేషన్ (వేరొకరిలా నటించడం), హనిట్రాప్‌లు, ఏపీకే ఫైల్ మోసాలు, అలాగే సోషల్ మీడియా ఫ్రాడ్‌లు వంటి వివిధ రకాల సైబర్ నేరాలపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా రూరల్ సీఐ మంజునాథ రెడ్డి మాట్లాడుతూ సైబర్ నేరాల బారిన పడకుండా ప్రతి ఒక్కరు జాగ్రత్తగా ఉండాలి. అనుమానాస్పదలిం కులు,యాప్స్,కాల్స్‌కి స్పందించ కూడదు. ఏవైనా సైబర్ మోసాలు జరిగితే వెంటనే 1930 నంబరుకు కాల్ చేయాలని సూచించారు.

## ప్రతి కుటుంబానికి ఆరోగ్య భద్రత కల్పిద్దాం
### డాక్టర్ బాలు

**శ్రీకాళహస్తి, చిత్తూరు ఎక్స్ ప్రెస్, అక్టోబర్ 09:**
శ్రీకాళహస్తి ప్రతికుటుంబానికి ఆరోగ్య భద్రత కల్పిద్దామని శ్రీరామ్ నగర్ కాలనీ యు పి హెచ్ సి సెంటర్ మెడికల్ ఆఫీసర్ డాక్టర్ బాలు అన్నారు. కేంద్ర ప్రభుత్వం జీఎస్టీ 2.0 తగ్గించిన సందర్భంగా పట్టణం లోని శ్రీరామ్ నగర్ కాలనీ యు పి హెచ్ సి సెంటర్ మెడికల్ ఆఫీసర్ డాక్టర్ బాలు సిబ్బందితో కలిసి అవగాహన ర్యాలీ గురువారం నిర్వహించారు. జీఎస్టీ సవరణలతో ఆరోగ్యానికి సంబంధించిన మెడిసిన్స్, మెడికల్ కిట్లు ధరలు తగ్గించి ప్రజలందరి ఆరోగ్య భద్రత కల్పించడం, కోసం కృషిచేసిన భారత ప్రధాని నరేంద్ర మోడీ, ఆర్థికశాఖ మంత్రినిర్మల సీతారా మన్,రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్ర బాబు నాయుడు లకు ధన్యవాదాలు తెలియజే శారు. ఈ సందర్భంగా డాక్టర్ బాలు మాట్లాడుతూ ప్రతి కుటుంబానికి బీమా, ఆరోగ్యానికి సంబంధించి ఆపరేషన్ కిట్లను,తదితర వస్తువులను తగ్గించడం తో ఆపరేషన్ ఖర్చులు కూడా తగ్గుతాయ ని ఈ సందర్భంగా తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఆసుపత్రి సిబ్బంది, ఏఎన్ఎంలు, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

## వి కోటలో మండల సర్వసభ్య సమావేశం..

### పంచాయితీ అధికారుల తీరుపై తీవ్రంగా మండిపడ్డ ఎంపీపీ.



**వీకోట, చిత్తూరు ఎక్స్ ప్రెస్, అక్టోబర్ 09.**
వీకోట ఎంపీడీవో కార్యాలయంలో గురువారం మండల ఎంపీపీ కే. యువరాజ్, వైస్ ఎంపీపీలు లక్ష్మణ్‌రెడ్డి, తమీంఖాన్‌ల అధ్యక్షతన ఎంపీడీవో వెంకటేశ్వరరావు సమక్షంలో సర్వసభ్య సమావేశం నిర్వహించరు. ఈ సమావేశానికి మండలంలోని సర్పంచులు, ఎంపీటీసీలు, జడ్పీటీసీలు, అన్నిశాఖల అధికారులు పాల్గొన్నారు. ఈ సమావేశంలో ఎంపీపీ కే.యువరాజ్ మాట్లాడుతూ..పంచాయతీ నిధులు ఉన్నా సర్పంచులు ఎంపీటీసీలు, జడ్పిటి సి,పనులు చేయలేక పోతున్నారని అన్నారు. వీటిపై విచారించగా ఏ పనులు చేసిన పంచాయతీ సెక్రటరీలు తాము చేసే పనులకు బిల్లులు పెట్టడం లేదని, మేము ఏమి చెప్పినా మా మాటవినడం లేదని ప్రజాప్రతినిధులు తమ దృష్టికి తీసుకువచ్చినారని మండిపడ్డారు. ఎంపీపీ యువరాజు పంచాయతీ సెక్రటరీలను ప్రశ్నిస్తూ ప్రజలచేత ఎన్ను కోబడిన ప్రజాప్రతినిధులకు మీరు సహకరించకుం డా, కూటమి ప్రభుత్వనాయకులు చెప్పిన మాటలు వినుకొని వారికి సహకరిస్తున్నారని, మీకు కూటమి ప్రభుత్వ నాయకుల ప్రజాప్రతినిధులు. లేక ప్రజలచేత ఎన్నుకోబడిన సర్పంచులు,ఎంపీటీసీలు, జడ్పిటిసిల మీకు నాయకులని ప్రశ్నించినారు. మండలంలోని కొన్ని గ్రామాలలో వీధి బల్బులు లేవని,కొన్నిచోట్ల వీధి బలుపులు మరమ్మ తులకు గురిఅయ్యాయని, వాటిని వెలిగిం చడానికి ఏ అధికారి సహకరించడం లేదని, అలాగే గ్రామాలలో త్రాగునీటి కొరత ఏర్పడిందని, ఎటుచూసి నా వర్షపు మురికి నీరు రోడ్లపై ప్రవహిస్తు న్న అధికారులు పట్టించు కోవడం లేదని వాపోయినరు. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా చిత్తూరు జిల్లా పరిషత్ చైర్మన్ జి. శ్రీనివాసులు పాల్గొన్నారు.

### గ్రామ ఉద్యాన సహాయకులు దినేష్ పై

## క్రమ-శిక్షణ చర్యలకు సిఫారసు

**కల్లూరు, చిత్తూరు ఎక్స్ ప్రెస్, అక్టోబర్ 09:**



పులిచెర్ల మండలం కమ్మపల్లి రైతు భరోసా కేంద్రం ఇంచార్జ్ గ్రామ ఉద్యాన సహాయకుడుగా ఉన్న దినేష్(ఇటీవల జరిగిన బదిలీల్లో పెనుమూరు మండలానికి బదిలీ అయ్యారు) పై క్రమశిక్షణ చర్యలకు వ్యవసాయశాఖ అధికారులు సంబంధిత శాఖ ఉత్తర్వులు జారీ చేశారు. గత మే నెలలో పంపిణీ చేసిన రాయితీ వేరుశనగ విత్తనాల సొమ్ము రూ 2,14,500 చెల్లించని కారణంగా క్రమశిక్షణ చర్యలకు సిఫారసు చేశారు. అలాగే పుంగనూరు మండలం వనమల దిన్నె ఏఈఓ శివ శంకరప్ప రూ 6,33,343,సదుం మండలం నడిగడ్డ గ్రామ పట్టు పరిశ్రమ శాఖ సహాయకురాలు ఎలిజిబెత్ రాణి.రూ 3,11,899 సోమల మండలం పెద్ద ఉప్పరపల్లి గ్రామ వ్యవసాయ సహాయకుడు నవీన్.రూ3,84,380సొమ్ము చెల్లించలేదు. దీంతో వీరిపై క్రమశిక్షణ చర్యలకు సిఫారసు చేసినట్టు. జిల్లా వ్యవసాయ శాఖ అధికారి మురళీకృష్ణ తెలిపారు.

## ప్రభుత్వ భూమిపై అక్రమ నిర్మాణాలు

### అధికారులు నోటీసులు జారీ



**రేణిగుంట, చిత్తూరు ఎక్స్‌ప్రెస్, అక్టోబర్ 09 :**
తిరుపతిజిల్లా రేణిగుంట మండలం పరిధి లోని కరకంబాడి రెవెన్యూ గ్రామం సర్వే నెంబర్ 453 చెన్నయ్యగుంట ప్రాంతంలో (సాక్షి ఆఫీసుకు ఎదురుగా) గల గుంట పోరంబోకు స్థలాన్ని కొందరు వ్యక్తులు గత మూడు సంవత్సరాలుగా అక్రమంగా ఆక్రమించి,షెడ్లు నిర్మించినట్లు రెవెన్యూ శాఖ అధికారులు నిర్వహించిన స్థల పరిశీలనలో గుర్తించారు. సంబంధిత ఆక్రమణ దారులు ప్రభుత్వ అనుమతి లేకుండా నిర్మాణాలు చేపట్టినట్లు తేలడంతో,వారిపై తగిన నోటీసులు జారీ చేసి, అవసరమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందని తహసీల్దార్ చంద్రశేఖర్ రెడ్డి తెలిపారు.

## అమ్మవారిని దర్శించుకున్న తెలుగు తమ్ముళ్లు



**వెదురుకుప్పం, చిత్తూరు ఎక్స్ ప్రెస్, అక్టోబర్ 09:**
వెదురుకుప్పం మండలం తిరుమలయ్య పల్లె పంచాయతీ గుర్రంవారి కండిగలో కనకదుర్గమ్మ నవ రాత్రి ఉత్సవాల్లో భాగంగా తెలుగుదేశంపార్టీ మాజీ మండల అధ్యక్షులు, క్లస్టర్ ఇంచార్జ్ మోహన్ మురళి, బోమ్మయ్యపల్లి గ్రామ కమిటీ అధ్యక్షులు వెంకటాద్రి నాయుడు, సొసైటీ డైరెక్టర్ మనోహర్ నాయుడు సీనియర్ నాయకులు నాగరాజురెడ్డి, శ్రీరాములు నాయుడు, నరసింహారెడ్డి, మహిళ నాయకురాలు రాణి దిలీప్ రెడ్డి, రాజు విద్యా సంస్థల అధినేత ప్రసాద్ రాజు, సోక్రటీస్ కరస్పాండెంట్ గుణశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

## జిఎస్టి పై అవగాహన సదస్సు కార్యక్రమం

**వెదురుకుప్పం, చిత్తూరు ఎక్స్ ప్రెస్, అక్టోబర్ 09:**




చిత్తూరు జిల్లా వెదురుకుప్పం మండలం పెరుమాళ్ళపల్లి పంచాయతీలో జిఎస్టిపై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ సచివాలయ సెక్రటరీలు, సచివాలయ సిబ్బంది. ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పిహెచ్ఓ ఏఎన్ఎం ఆశా వర్కర్లు, రెవెన్యూ సిబ్బంది, గ్రామ ప్రజలు అందరూ పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక సెక్రటరీ మాట్లాడుతూ జీఎస్టీపై ప్రజలకు అవగాహన కల్పించి, జిఎస్టి ద్వారా మనకు ఏ విధంగా ఆదాయం వస్తుందో వివరించడం జరిగినది.

### ప్రజా సేవకు అంకితభావంతో

## దీర్ఘకాలిక ఇంటి సమస్యకు పరిష్కారం



**కల్లూరు,చిత్తూరు ఎక్స్ ప్రెస్, అక్టోబర్09:**
ప్రజలకు సేవ చేయాలని చిత్తశుద్ధి విధులలో అంకితభావంఉంటే ఎలాంటి సమస్య అయినా పరిష్కారం అవుతుందని నిరూపించారు. పులిచెర్ల మండల తహాశీల్దార్ జయసింహ పులిచెర్ల మండలం రెడ్డివారి పల్లి పంచాయతీ ముప్పిరెడ్డిగారిపల్లికి చెందిన ముంతాజ్ బీ కి గ్రామంలో సొంత ఇల్లు ఉన్నది. ఈ ఇంటి విషయమై ముంతాజ్‌బీకి తన కుమార్తె అల్లుడితో కొన్ని సంవత్సరాల క్రితం సమస్య ఏర్పడింది. ఈ విషయమై పలుసార్లు వారు గొడవలు పడడం పోలీస్ కేసులు పెట్టుకోవడం జరిగింది సమస్య ఎంతకు తీరక జటిలం కావడంతో తహాశీల్దార్ జయసింహ దృష్టికి ఈ సమస్య వచ్చింది.దీంతో తహాశీల్దార్ జయసింహముంతాజ్‌బీతో వారి కుటుంబ సభ్యులతో చర్చించి.. గొడవలు పడితే జరిగే పరిణామాలు గురించి వివరించారు. సమస్య పరిష్కారం అయితే ఎంతో ప్రశాంతంగా ఉంటారని మానవతా దృక్పథంతో తహాశీల్దార్ జయసింహ వారికి అన్ని విధాల నచ్చచెప్పడంతో వారు సమస్య పరిష్కారానికి ఒప్పుకున్నారు, దీంతో తహాశీల్దార్ జయసింహ ఆదేశాల మేరకు తహసిల్దార్ కార్యాలయ సీనియర్ నాయకులు ముబారక్ భాష, గ్రామ రెవెన్యూ అధికారి రెడ్డప్ప ఇరువురు చాకచక్యంతో ఎవరైతే ఇంటి తాళాలు వేశారు వారి దగ్గర నుంచే ఇంటి తాళాలు తీయించారు. ఈ సమస్య పరిష్కారంలో ట్విస్ట్.. ఏమిటంటే ఎవరైతే ఇంటికి తాళాలు వేశారో వారి దగ్గరే ఇంటికి తాళం తీయించడం.ఇలా దీర్ఘకాలంగా ఉన్న గ్రామంలోని ఇంటి సమస్యను చక్కటి పరిష్కారంతో తహాశీల్దార్ జయసింహకు గ్రామస్తులు ప్రశంసలు కురిపిస్తున్నారు.

## వైద్యశాలల వ్యాపార కేంద్రాల



**పీలేరు, చిత్తూరు ఎక్స్ ప్రెస్, అక్టోబర్ 09:**
అన్నమయ్యజిల్లా పీలేరు పట్టణంలో ఉన్న ప్రముఖ వైద్యశాలలు వ్యాపార కేంద్రాలుగా మారుతున్నాయని, మానవతా విలువలు మర్చిపోయి నిర్దయగా వ్యవహరిస్తున్నారని ఎన్.ఎస్. యూ.ఐ రాష్ట్ర ఉపాధ్యక్షులు అమృత్ తేజ అన్నారు. అదే విధంగా, వైద్యశాలకు కొమ్ముకాస్తున్న ఆరోగ్య శాఖ అధికారులను గుర్తించి, వారిని తక్షణం విధులనుంచి తొలగించాలనీ, లేకపోతే ఈ విషయాన్ని ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్తామని తెలిపారు.

## వి కోటలో శనివారం ఉచిత కమిటీ వైద్య పరీక్షలు

**వి.కోట, చిత్తూరు ఎక్స్ ప్రెస్, అక్టోబర్ 09.**
వీకోటలోని కళావతి దశరథరెడ్డి గార్ల చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ఈ నెల 11వ తేదీ శనివారం ఉదయం 9:30 గంటల నుండి మధ్యాహ్నం 1:30 గంటల వరకు స్థానిక కే ఏ ఆర్ ఎస్ గ్రీన్ సిటీ అమ్మ ఆక్ట్స్ కార్యాలయం (ఖలీఫ్ టెంకాయ తోపు)నందు,ప్రజలకు ఉచితంగా కంటి పరీక్షలు నిర్వహించి అవసరమైనటువంటి వారికి ట్రస్టు ద్వారా ఉచితంగా కంటి అద్దాలు అందిస్తామని కళావతి దశరథ రెడ్డి చారిటబుల్ ట్రస్ట్ యాజమాన్యం తెలియజేసినారు. ఈ శిబిరానికి వచ్చేవారు పరిశుభ్రంగా తలస్నానం చేసి, ఉతికిన వస్త్రాలు ధరించుకొని, ఆధార్ కార్డు గాని లేదా బియ్యం కార్డు జిరాక్స్ కాపీ ఒకటి తీసుకొని రావాలని తెలియజేసినారు. ఈ సదా అవకాశాన్ని వీకోట మండల ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరినారు.

### పార్టీ కోసం అహర్నిశలు పనిచేసే

## నిస్వార్థ సేవకుడికి నిజమైన గుర్తింపు

### వైసిపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా వల్లివేడు పృథ్వి రెడ్డి



**కల్లూరు,చిత్తూరు ఎక్స్ ప్రెస్,అక్టోబర్ 09:**
వైసిపి రాష్ట్ర ప్రధానకార్యదర్శిగా (పార్ల మెంట్).. వల్లివేడు పృథ్వీరెడ్డి అలియాస్ రాజారెడ్డిని నియమించారు. ఈ మేరకు వైసిపి రాష్ట్రపార్టీ కార్యాలయం ఉత్తర్వులు జారీ చేసింది. వల్లివేడు పృథ్వీరెడ్డి ఆది నుంచి వైసీపీ పార్టీలో కొనసాగుతూ మాజీ మంత్రి ఎమ్మెల్యే పెద్దిరెడ్డి రామ చంద్రారెడ్డి, ఎంపీ పెద్దిరెడ్డి మిథున్‌రెడ్డికి అత్యంత సన్నిహితంగా ఉంటూ పార్టీ బలోపేతానికి ముందుంటున్నారు. అధికారంలో ఉన్న లేకున్నా పదవులు ఆశించకుండా ఎమ్మెల్యే పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి సూచనలతో వైసిపి పార్టీ కార్యక్రమాల్లో చురుగ్గా పాల్గొంటున్నారు. వల్లివేడు పృథ్వీరెడ్డి నియోజకవర్గం స్థాయిలో కాకుండా ఉమ్మడి చిత్తూరు జిల్లా వ్యాప్తంగా తనకంటూ ఒక ప్రత్యేక గుర్తింపు పొంది అనుచర వర్గాన్ని ఆదుకుంటున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ. వైసీపీ బలోపేతానికి నిరంతరం కృషి చేస్తానని అన్నారు. తనను నియమించిన మాజీ సీఎం వైయస్ జగన్మోహన్ రెడ్డి ఎమ్మెల్యే పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి ఎంపీ పెద్దిరెడ్డి మిథున్ రెడ్డిలకు కృతజ్ఞతలు తెలిపారు. వల్లివేడు పృథ్వి రెడ్డికి పదవి రావడంతో ఆయన అనుచరులు సంబరాలు చేసుకున్నారు.

## చినుకు పడితే చిత్తడి

### వీకోట బస్టాండ్..దుర్గంధము...
### బురదతో... ఇబ్బందులు పడుతున్న ప్రయాణికులు.

**వీ.కోట, చిత్తూరు ఎక్స్ ప్రెస్, అక్టోబర్09:**



వీకోట పట్టణంలోని ఆర్టీసీ బస్టాండ్.. గత పది సంవత్సరాల నుండి వర్షాలు పడినప్పుడల్లా ప్రయాణికులు నానా ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. బస్టాండ్ ప్రాంగణంలో బురద నీరు వ్యక్త పదార్థాలుతో నిండిపోయి ప్రయాణికులు అడుగు తీసి అడుగు వేయాలంటే ముక్కులు మూసు కొని వస్త్రాలను సర్దుకొని అడుగులు మార్చాల్సి వస్తున్నది. స్థానికులు కానీ, ప్రయాణికులు కానీ, ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ మీడియా వారు కానీ ఎన్నిసార్లు ఆర్టీసీ అధికారుల దృష్టికి తీసు కెళ్లిన పూర్తిస్థాయిలో వీకోటలోని బస్టాండ్ ప్రాంగణము మరమ్మతులు జరగలేదని ప్రయాణి కులు వాపోతున్నారు. స్థానికుల కథనం మేరకు వి కోట బస్టాండ్ వాణిజ్య సముదాయాలద్వారా ప్రతి నెల కుప్పం డిపోకు లక్షల్లో ఆదాయం వస్తున్న అభి వృద్ధి మాత్రం కానరాన్ని దూరంలో ఉన్నదని ప్రజలు విస్తీ పోతున్నారు. ఇకనైనా ఈ బస్టాండ్‌ని అధికారులు గుర్తించి కనీస మౌలిక వసతులు కల్పించి ప్రయాణికులకు సహాయపడతారని ప్రజలు ముక్తకంఠంతో కోరుతున్నారు.

## సింగిల్ విండోలో విరివిగా రుణాలు



**చౌడేపల్లి, చిత్తూరు ఎక్స్‌ప్రెస్, అక్టోబర్ 09:**
చౌడేపల్లి సింగిల్ విండో ద్వారా రైతులకు విరివిగా రుణాలు అందిస్తున్నట్లు సింగిల్ విండో చైర్మన్ పగడాల హరి రాయల్ అన్నారు. ఈ మేరకు గురువారం స్థానిక సింగిల్ విండో కార్యాలయంలో రైతుకు రుణానికి సంబంధించిన చెక్కును అందించారు. ఇప్పటివరకు సింగిల్ విండో ద్వారా రూ 45 లక్షల వరకు రుణాలు అందించామని ఆయన అన్నారు, స్వల్ప దీర్ఘకాలిక రుణాలపై తక్కువ శాతం వడ్డీతో రుణాలు అందిస్తున్నట్లు వివరించారు రూ 2లక్షల నుంచి 5 లక్షల వరకు రుణాలు అందించడం జరుగుతుందన్నారు.సహకార సంఘాల ద్వారా 2015 మార్చి 31 తేదీలోపు పంపిణీ కాబడి నేటికి వాయిదా మీరి ఎన్ పి ఏలుగా మాది నిల్వ ఉన్న స్వల్పకాలిక రుణాలకు ఓటీఎస్ పథకము ప్రవేశపెట్టారన్నారు అదేవిధంగా దీర్ఘకాలిక రుణ బకాయిలను చెల్లించినచో కంతులపై పూర్తిగా అపరాధ వడ్డీ కంతులపై వడ్డీ మాఫీ చేయడం జరుగుతుందన్నారు. అంతేకాకుండా గృహ రుణాలు సైతం అందిస్తామన్నారు సింగిల్ విండో ద్వారా మరిన్ని రుణాలు అందిస్తున్నట్లు సమాచారం కోసం స్థానిక కార్యాలయంలో సంప్రదించాలని ఆయన కోరారు ఈ మేరకు చెక్కును రైతుకు అందించారు.ఈ కార్యక్రమంలో సీఈవో మునిరాజా రైతులు పాల్గొన్నారు.

## న్యాయమూర్తి పై చెప్పు విసరడం అప్రజా స్వామీకం




**చౌడేపల్లి, చిత్తూరు ఎక్స్‌ప్రెస్, అక్టోబర్ 09:**
సుప్రీంకోర్టు న్యాయమూర్తిపై చెప్పు విసరడం అప్రజ స్వామికమని సిఐటియు కులవివక్ష పోరాట సంగం నాయకులు డాక్టర్ చంద్ర, వాసులు అన్నారు. సుప్రీం కోర్టు న్యాయమూర్తి గొగోయ్‌పై న్యాయ వాది రవి కిషోర్ చెప్పు విసిరినందుకు సంఘాల ఆధ్వర్యంలో స్థానిక బస్టాండ్‌లో ధర్నార్యాలీ రెవిన్యూ కార్యాలయంలో అధికారులకు వినతిపత్రాన్ని అందించారు. సుప్రీంకోర్టు న్యాయమూర్తులకే రక్షణ కరువైందని ఇది ప్రజాస్వామ్యానికి గొడ్డలి పెట్టు లాంటిదని వారు అభివర్ణించారు. న్యాయవాదిని అరెస్టు చేసి చట్టపరంగా శిక్షించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు శంకరప్ప, శేఖర్, శ్రీరాములు, కృష్ణమూర్తి, పొదలపల్లి రమణ, బ్యాంకు రెడ్డప్ప, తదితరులు పాల్గొన్నారు.

## బాత్రూంలో పడి విద్యార్థికి తీవ్ర గాయాలు



**చౌడేపల్లి, చిత్తూరు ఎక్స్ ప్రెస్, అక్టోబర్ 09:**
చిత్తూరు జిల్లాలోని చౌడేపల్లి మండలం దుర్గసముద్రం పంచాయతీ బుటకపల్లిలో గురువారం ఆడుకుంటూ బాత్రూంలో పడ్డ మూడవతరగతి విద్యార్థికి తీవ్ర గాయాల య్యాయి. చౌడేపల్లి ఎస్ఐ నాగేశ్వరరావు కథనం మేరకు.. బుటకపల్లిలో ఓ ఆలయం సమీపన ప్రత్యేక పూజలు జరుగుతుండగా విద్యార్థి ప్రదీప్ (10) ప్రాథమిక పాఠశాలలో ఆడుకుంటూ గోడ ఎక్కాడు. ప్రమాదవశాత్తు కాలుజారి బాత్రూంలో పడడంతో అప్పటికే పగిలి ఉన్న టైల్స్ కడుపులో గుచ్చుకుని పేగులు బయటకు వచ్చాయని తెలిపారు. బాధితుడిని వెంటనే మదనపల్లి జిల్లా ప్రభుత్వాసుపత్రికి తరలించగా డాక్టర్లు పరీక్షించి అక్కడ నుంచి రుయాకు వెళ్లాలని రెఫర్ చేశారు. కేసు దర్యాప్తులో ఉందని ఎస్ ఐ నాగేశ్వరావు చెప్పారు.

## ఈవో బ్రహ్మానందరెడ్డిని సన్మానించిన

### తెలుగుయువత మండల అధ్యక్షులు నల్లారి రియాజ్.

**పీలేరు, చిత్తూరు ఎక్స్‌ప్రెస్, అక్టోబర్ 09:**
అన్నమయ్యజిల్లా పీలేరు ఈవోగా నియ మితులైన బ్రహ్మానందరెడ్డిని మర్యాదపూ ర్వకంగా కలిసి అభినందనలు తెలిపిన తెలుగుదేశం పార్టీ పీలేరుమండల తెలుగు యువతఅధ్యక్షులు నల్లారి రియాజ్. మాట్లాడుతూ పీలేరు పట్టణ శుభ్రత, పరిశుభ్రతపై దృష్టిపెట్టి పరిశుభ్రంగా ఉంచడంతో పాటు, పట్టణ ప్రజలకు త్రాగునీరు కొరత లేకుండా చూడాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఖాజా, పై రోజ్, షఫీ, రాకేష్, ఆబిద్, రేవంత్, షాహిద్ తదితరులు పాల్గొన్నారు.

### రాష్ట్రీయ గోకుల్ మిషన్ ద్వారా

## పాడి పశువుల గర్భకోశ వ్యాధుల చికిత్స శిబిరం



**వెదురుకుప్పం, చిత్తూరు ఎక్స్ ప్రెస్, అక్టోబర్ 09:**
ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర పశుగణాభివృద్ధి సంస్థ, రాష్ట్రీయ గోకుల్ మిషన్ ద్వారా పాడి పశువుల గర్భకోశ వ్యాధుల చికిత్స శిబిరాన్ని సంతబైలు గ్రామంలో నిర్వహించినట్టు, వెదురుకుప్పం ప్రాంతీయ పశువైద్యశాల సహాయసంచాలకులు డా రూప సుందరి తెలిపారు.కార్యక్రమంలో భాగంగా రైతులకు శాస్త్రీయ యాజమాన్య పద్ధతులు, నట్టల నివారణ, పశువ్యాధి నివారణ పరీక్షలు, గాలికుంటు వ్యాధి నివారణ చర్యలపై పశుగణాభివృద్ధి సంస్థ నుండి వచ్చిన డా యశోద అవగాహన కల్పించారు. 20,000/- రూపాయలు విలువ చేసే మందులు,మినరల్ మిక్చర్ను కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా విచ్చేసిన పుత్తూరు డివిజన్ ఉప సంచాలకులు డా గోవిందయ్య ఉచితంగా అందచేసారు. కార్యక్రమంలో వెదురుకుప్పం మండల పశువైద్యాధికారి డా రాజేష్, సంతబైలు సర్పంచ్, పశువైద్య సిబ్బంది, గణేష్, రామదాస్, కావేరి, పాడిరైతులు పాల్గొన్నారు .

Edited Printed Published & Owned by Dama VijayAKumar. And Printed at Vijay Publishers and Printers, #1-176, Anjur Village and Post, K.V.B.Puram Mandal, Tirupati District, Andhra pradesh.
Published at Vijay Publications, 1-176, Anjur Village and Post, K.V.B.Puram Mandal, Tirupati District, Andhra pradesh. EDITOR DAMA VIJAYAKUMAR, RNI. NO. APTEL/2023/86143